## 1 నుంచి 'క్యాట్' రిజిస్ట్రేషన్లు

హైదరాబాద్, జూలై 28 (నమస్తే తెలంగాణ): ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్‌లో ప్రవేశాలకు నవంబర్ 24న కామన్ అడ్మిషన్ టెస్టు(క్యాట్)-2024 ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నారు. ఆదివారం క్యాట్ నోటిఫికేషన్ విడుదలైంది. ఆగస్టు 1 నుంచి సెప్టెంబర్ 13 వరకు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్లు చేసుకోవచ్చు. జనవరి రెండో వారంలో ఫలితాలు విడుదల కానున్నాయి. జనరల్ అభ్యర్థులకు రూ.2,500, ఎస్సీ, ఎస్టీలకు 1,250 రిజిస్ట్రేషన్ ఫీజు నిర్ణయించారు. దరఖాస్తుదారుల ఈ-మెయిల్ ఐడీ, మొబైల్ నంబర్ ఉండాలని తెలిపారు. వివరాలకు www.iimcat.ac.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలని సూచించారు.

## ఎస్‌జీటీలకు పదోన్నతులు కల్పించాలి: ఫోరం

హైదరాబాద్, జూలై 28 (నమస్తే తెలంగాణ): ఉపాధ్యాయుల పదోన్నతుల్లో ఎస్జీటీలకు అన్యాయం జరిగిందని తెలంగాణ ఎస్జీటీ నాయకులు రామదాసు, అనిల్‌కుమార్‌రెడ్డి ఆదివారం ఒక ప్రకటన పేర్కొన్నారు. 10వేల పీఎస్‌హెచ్‌ఎం కొత్త పోస్టులు మంజూరు చేసి, వాటిని పదోన్నతుల ద్వారా భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరారు.

## ప్రభుత్వం హామీల అమలు తప్పించుకునే ప్రయత్నం

- ఎమ్మెల్సీ శేరి సుభాశ్‌రెడ్డి

హైదరాబాద్, జూలై 28 (నమస్తే తెలంగాణ) : ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలు నుంచి కాంగ్రెస్ ప్రభుత్వం తప్పించుకునే ప్రయ త్నం చేస్తున్నదని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ శేరి సుభాశ్‌రెడ్డి మండిపడ్డారు. రూ.2 లక్షల రుణమాఫీ ఒకే దఫా చేస్తామని చెప్పి మాట తప్పిందని ఆరోపించారు. సీజన్ ప్రారంభమై నెల దాటినా రైతు భరోసా ఇవ్వలేదని విమర్శించారు. ఆరు గ్యారెంటీల అమలుకు బడ్జెట్‌లో నిధులు కేటాయించలేదని ఆరోపించారు. పింఛన్ రూ.4వేలకు పెంచుతామని అధికారంలోకి వచ్చి 8 నెలలు గడిచినా అమలుచేయకపోవడం విడ్డూరంగా ఉందని విమర్శించారు.

## అమ్మలకు బోనం

హైదరాబాద్ నగరంలో ఆదివారం ఆషాఢమాస బోనాల సంబురం అంగరంగ వైభవంగా జరిగింది. నగర సంస్కృతిలో భాగమైన ఈ వేడుకల సందర్భంగా అమ్మవార్లకు వాడవాడలా బోనాలు సమర్పించారు. డప్పు చప్పుళ్లు, శివసత్తుల విన్యాసాలు, యువత నృత్యాల మధ్య నగరమంతా సందడి నెలకొన్నది. చార్మినార్ భాగ్యలక్ష్మి, కార్వాన్ దర్బార్ మైసమ్మ, నల్లపోచమ్మ, చిలకలగూడ కట్టమైసమ్మ, లాల్‌దర్వాజ మహంకాళి, సరూర్‌నగర్ ఖిలా మైసమ్మ, నాచారం శ్రీమహంకాళి సహిత, మీరాలం మండి మహంకాళి, గోల్కొండ అక్కన్న మాదన్న ఆలయాల్లో వైభవంగా బోనాల వేడుకలు నిర్వహించారు. - జూబ్లీహిల్స్

## బీసీ రిజర్వేషన్లు పెంచకపోతే యుద్ధమే

- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు కృష్ణయ్య హెచ్చరిక

రవీంద్రభారతి, జూలై 28: ఎన్నికల మ్యానిఫెస్టోలో హామీ ఇచ్చినట్టుగా పంచాయతీరాజ్ ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు 22 నుంచి 42 శాతానికి పెంచకపోతే రాష్ట్ర ప్రభుత్వంపై యుద్ధం చేస్తామని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య హెచ్చరించారు. ఆదివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. బీసీ కులగణన చేపట్టాకే పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తామని చెప్పిన రేవంత్‌రెడ్డి ఇప్పుడు ఆ మాటే ఎత్తకుండా నిర్వహిస్తామనడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో రెడ్డి పార్టీగా మారిపోయిందని విమర్శించారు. బీసీ మంత్రులకు, ఎమ్మెల్యేలకు నోళ్లు మూగపోయాయా? బీసీ రిజర్వేషన్లపై సీఎం రేవంత్‌రెడ్డిని ఎందుకు నిలదీయడంలేదు?' అని ప్రశ్నించారు. సమావేశంలో కృష్ణ, మల్లేశ్, రాజేందర్, అంజి, దీపిక పాల్గొన్నారు.

# మోసాలతో అధికారం అబద్ధాలతో పాలన

మొదటిపేజీ తరువాయి...

లింకు పెట్టి సభలో మాట్లాడారని, ప్రతిపక్ష బీఆర్ఎస్‌ను వివరణ ఇవ్వకుండా చేశారని ఆగ్రహం వ్యక్తంచేశారు. మరోవైపు తన అనుకూల మీడియాలో రోత రాతలు రాయించారని దుయ్యబట్టారు. రేవంత్‌రెడ్డి లాంటి నీచమైన సీఎం దేశంలో మరెవరూ లేరని తీవ్రస్థాయిలో విమర్శించారు. తెలంగాణభవన్‌లో ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ 2017లోనే రైతుల మోటర్లకు మీటర్లు పెట్టేందుకు కేసీఆర్ ఒప్పుకున్నట్టు, అధికారులు సంతకాలు చేసినట్టు అసెంబ్లీలో రేవంత్‌రెడ్డి అబద్ధాలు చెప్పి సభను, ప్రజలను తప్పుదోవ పట్టించారని మండిపడ్డారు. రేవంత్‌రెడ్డి సభలో చదివింది ఉదయ్ పథకానికి చెందినదని, వ్యవసాయ వినియోగదారులు మినహా 500 యూనిట్లకుపైగా విద్యుత్తును వినియోగించే పరిశ్రమలు స్మార్ట్ మీటర్లు పెట్టాలని ఆ లేఖలో కేంద్రం పేర్కొన్నదని చెప్పారు. ఈ పథకంలో నాటి కాంగ్రెస్‌పాలిత రాష్ట్రాలతోపాటు మొత్తం 27 రాష్ట్రాలు చేరాయని గుర్తుచేశారు. ఆర్థిక క్రమశిక్షణ, డిస్కంల అప్పులను రాష్ట్ర ప్రభుత్వం భరించేలా కేంద్రం ఉదయ్ స్కీమ్ తేవడంతో తెలంగాణ కూడా చేరిందని చెప్పారు. ఈ పథకంలో భాగంగా స్మార్ట్ మీటర్లు పెట్టాలని కోరగా, అప్పటికే వినియోగదారులందరికీ మీటర్లు ఉన్నందున స్మార్ట్ మీటర్లు ఎక్కడా పెట్టలేదని స్పష్టంచేశారు. ఆ తర్వాత

తెలంగాణ భవన్‌లో మాట్లాడుతున్న మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి

2021లో ఎఫ్ఆర్‌బీఎం రుణాలు 5 శాతం పెంచుతామని, రైతుల మోటర్లకు మీటర్లు పెట్టాలని కేంద్ర ప్రభుత్వం ఎంత ఒత్తిడి చేసినా రైతుల ప్రయోజనాల కోసం నాడు సీఎం కేసీఆర్ ఒప్పుకోలేదని గుర్తుచేశారు. ఫలితంగా రూ.30 వేల కోట్ల ఎఫ్ఆర్‌బీఎం నిధులు కోల్పోవాల్సి వచ్చిందని చెప్పారు.

### మీడియాలో తప్పుడు వార్తలు

రాష్ట్రంలో ఇప్పటివరకు ఎక్కడా ఎలాంటి స్మార్ట్ మీటర్లు బిగించలేదని జగదీశ్‌రెడ్డి స్పష్టం చేశారు. రేవంత్‌రెడ్డి వ్యవసాయ బావి, లేదా ఆయనకు తెలిసిన ఎవరైనా రైతు మోటర్‌కు మీటరు బిగించామా? అని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఎక్కడ రైతుల మోటర్లకు స్మార్ట్ మీటర్లు ఉన్నాయో రేవంత్ చెప్పాలని నిలదీశారు. అనుకూల మీడియాలో కరెంట్ మీటర్లపై పతాక శీర్షికలతో తప్పుడు వార్తలు రాయించారని విమర్శించారు. తప్పుడు వార్తలపై ఆయా మీడియా సంస్థలు తమ వైఖరిని మార్చుకోవాలని హితవుపలికారు. విద్యుత్తు సంస్థలను ప్రైవేట్ వాళ్లకు అప్పగించే విధానంలో భాగంగానే సీఎం చీప్ ట్రిక్కులు ప్లే చేస్తున్నారని దుయ్యబట్టారు. ఎఫ్ఆర్‌బీఎం ప్రతిపాదనల కింద రైతుల మోటర్లకు మీటర్లు పెట్టనందునే తెలంగాణకు నిధులివ్వలేదని స్వయంగా కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ చెప్పిన విషయాన్ని గుర్తుచేశారు. ఇందుకు సంబంధించిన వీడియో క్లిప్పింగ్‌ను మీడియా ప్రతినిధులకు జగదీశ్‌రెడ్డి చూపించారు. హైదరాబాద్ పాతనగరంలో కరెంటు బిల్లులు కట్టడం లేదని, పేపర్లలో తప్పుడు రాతలు రాయించారని పేర్కొన్నారు. అక్కడ కూడా విద్యుత్తు బిల్లులు 90-95 శాతం మేరకు వసూలవుతున్నాయని చెప్పారు. విద్యుత్తు బిల్లుల వసూలును ప్రైవేట్ కంపెనీలకు అప్పగించేందుకు రేవంత్‌రెడ్డి రంగం సిద్ధంచేశారని, తొలుత ఓల్డ్‌సిటీ, తర్వాత రాష్ట్రాన్ని ప్రైవేటుకు అప్పగించేందుకు కుట్రచేశారని మండిపడ్డారు. దొంగలు దొంగలు కలిసి ఊళ్లు పంచుకుంటున్నట్టుగా పరిస్థితి ఉన్నదని ధ్వజమెత్తారు.

### స్మార్ట్ మీటర్ల ప్రస్తావన దుర్మార్గం

స్మార్ట్‌మీటర్ల ప్రస్తావనను ఇపుడు తీసుకురావడంలో దుర్మార్గం దాగి ఉన్నదని జగదీశ్‌రెడ్డి విమర్శించారు. కొలంబస్‌లా, వాస్కోడిగామాలా ఏదో కనిపెట్టినట్టు రేవంత్‌రెడ్డి ఉదయ్ స్కీమ్ పేపర్‌ను సభకు తీసుకొచ్చారని ఎద్దేవాచేశారు. అసెంబ్లీలో ఉన్నది ఉన్నట్టు చదవలేదని, మందబలంతో సభను ఏమార్చగలడేమో గానీ ప్రజల నుంచి రేవంత్‌రెడ్డి తప్పించుకోలేడని హెచ్చరించారు. కేంద్రం రాష్ట్రాల మధ్య జరిగే ఉత్తర ప్రత్యుత్తరాలు ఎవరూ దాచిపెట్టలేరని, పబ్లిక్ డొమైన్‌లో ఎప్పుడూ ఉంటాయని చెప్పారు. 'విద్యుత్తు మీటర్లపై చర్చలో అసెంబ్లీలో తప్పించుకున్నవ్.. బహిరంగ చర్చకు వస్తావా రేవంత్ ? అని జగదీశ్‌రెడ్డి సవాల్ విసిరారు. స్మార్ట్ మీటర్ల పేరిట రైతులకు రేవంత్ ఉరేసే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. తనకిష్టమైన ప్రైవేట్ సంస్థలకు విద్యుత్తు పంపిణీ వ్యవస్థను కట్టబెట్టేందుకు కొత్త డ్రామా ఆడుతున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. తెలంగాణ ప్రజలు రేవంత్ కుట్రలను గమనించాలని సూచించారు. సమావేశంలో మాజీ మంత్రి మహమూద్ అలీ, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్, రాష్ట్ర కార్పొరేషన్ మాజీ చైర్మన్ కే వాసుదేవరెడ్డి పాల్గొన్నారు.

# 8 నెలల్లో 500 హత్యలు

- రాష్ట్రంలో శాంతిభద్రతలు అదుపుతప్పినయ్
- ప్రభుత్వం, పోలీసుయంత్రాంగం విఫలం : హరీశ్‌రావు

హైదరాబాద్, జూలై 28 (నమస్తే తెలంగాణ) : రాష్ట్రంలో శాంతిభద్రతల నిర్వహణలో ప్రభుత్వం, పోలీసుయంత్రాంగం పూర్తిగా విఫలమయ్యాయని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. హత్యలు యథేచ్ఛగా జరుగుతున్నా ప్రభుత్వానికి చీమ కుట్టినట్టయినా లేదు అని ఆదివారం ఒక ప్రకటనలో దుయ్యబట్టారు. 'కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా గాడితప్పాయి. 8 నెలల్లో 500 హత్యలు జరిగాయని నేను అసెంబ్లీలో ప్రభుత్వాన్ని ప్రశ్నించిన మరునాడే హైదరాబాద్‌లో రెండు హత్యలు జరగడం తీవ్ర దిగ్భ్రాంతిని కలిగిస్తున్నది. హోంశాఖను కూడా నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి రాష్ట్రంలో జరుగుతున్న నేరాలపై ఇంతవరకు పోలీసులతో సమీక్ష నిర్వహించలేదు. ప్రభుత్వ ప్రాధాన్యాల్లో లా అండ్ ఆర్డర్ లేకపోవడం బాధాకరం. పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో హైదరాబాద్ సహా తెలంగాణలో నెలకొల్పిన శాంతి భద్రతల కారణంగా వేలకోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చాయి. సీఎం రాజకీయాలకు అతీతంగా స్పందించి, రాష్ట్రంలో ప్రశాంత వాతావరణాన్ని నెలకొల్పడంపై దృష్టి సారించాలని కోరుతున్నా' అని పేర్కొన్నారు.

ఎంపీడీవోల రాష్ట్ర నూతన కార్యవర్గాన్ని అభినందిస్తున్న సభ్యులు

## ఎంపీడీవో సంఘం రాష్ట్ర కార్యవర్గం

- అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా శ్రీనివాసరావు, పద్మావతి ఎన్నిక

హైదరాబాద్, జూలై 28 (నమస్తే తెలంగాణ): ఎంపీడీవో సంఘం రాష్ట్ర నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నట్టు సంఘం నేతలు ఒక ప్రకటనలో తెలిపారు. టీజీఈవో ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా పరిషత్తు కార్యాలయంలో జరిగిన ఎన్నికల్లో కమిటీ అధ్యక్షుడిగా టీ శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శిగా జే పద్మావతి, ట్రెజరర్‌గా సయ్యద్ తారీఖ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని పేర్కొన్నారు. సహాధ్యక్షుడిగా కే ధన్‌సింగ్, ఉపాధ్యక్షులుగా ఎం మోహన్, జీ సంతోశ్, బీ మల్లికార్జున్, ఎన్ భారతి, జాయింట్ సెక్రటరీలుగా టీ బాలరాజురెడ్డి, జీ వాణి, ఎన్ దివ్యదర్శనరావు ఎన్నికయ్యారు. పబ్లిసిటీ సెక్రటరీగా కే జమలారెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీగా కే స్వరూప, కే శేషాద్రి, కార్యాలయ సెక్రటరీగా ఏ శ్రీనివాసరెడ్డి, కల్చరల్ సెక్రటరీగా బీ హిమబిందు ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారులుగా బాబు బేరి వ్యవహరించారు. కార్యక్రమంలో టీజీవో రాష్ట్ర అధ్యక్షుడు ఏలూరు శ్రీనివాసరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ సత్యనారాయణ, టీఎంపీడీవోస్ మాజీ అధ్యకుడు సత్తయ్య, 32 జిల్లాల అధ్యక్ష, కార్యదర్సులు తదితరులు పాల్గొన్నారు.

టీజీవోఏ సిటీ కార్యవర్గాన్ని సన్మానిస్తున్న సభ్యులు

## టీజీవోఏ సిటీ అధ్యక్షుడిగా వెంకట్ గండూరి

- కార్యదర్శిగా నిరంజన్‌రెడ్డి, ట్రెజరర్‌గా స్వర్ణలత ఎన్నిక

హైదరాబాద్, జూలై 28 (నమస్తే తెలంగాణ): తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ (టీజీవోఏ) హైదరాబాద్ సిటీ కమిటీ నూతన అధ్యక్షుడిగా వెంకట్ గండూరు, కార్యదర్శిగా నిరంజన్‌రెడ్డి, ట్రెజరర్‌గా స్వర్ణలత ఎన్నికయ్యారు. ఈ మేరకు ఆదివారం అసోసియేషన్ భవన్‌లో రాష్ట్ర నేతలు ఏలూరి శ్రీనివాస్, సత్యనారాయణ సమక్షంలో జరిగిన ఎన్నికల్లో రాష్ట్ర నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్టు ప్రకటించారు. కమిటీ అసోసియేట్ ప్రెసిడెంట్‌గా శిరీష, ఉపాధ్యక్షులు బాబుబేరి, లావణ్య, వినోద్‌రెడ్డి, స్పోర్ట్స్ సెక్రటరీ వై శ్రీనివాస్, ఆర్గనైజింగ్ సెక్రటరీ శివకుమార్, కల్చరల్ సెక్రటరీ యశోద, పబ్లిసిటీ సెక్రటరీ యాదగిరి, కార్యాలయం కార్యదర్శులుగా ప్రభాకర్ శ్రీవాత్సవ, గంగారెడ్డి తదితరులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర మహిళా ప్రతినిధి దీపారెడ్డి, సంయుక్త కార్యదర్శి పరమేశ్వర్‌రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు యాదగిరి, హైదరాబాద్, మేడ్చల్, జిల్లాల అధ్యక్షులు కృష్ణయాదవ్, శ్రీనివాసమూర్తి, నల్లగొండ జిల్లా కార్యదర్శి ఎం శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## రైతాంగాన్ని ఢిల్లీకి తాకట్టు పెట్టిన రేవంత్

- అందుకే వ్యవసాయ మోటర్లకు మీటర్లు
- మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

హైదరాబాద్, జూలై 28 (నమస్తే తెలంగాణ): రాష్ట్ర రైతాంగ శ్రమను సీఎం రేవంత్‌రెడ్డి ఢిల్లీకి తాకట్టు పెడుతున్నాడని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ధ్వజమెత్తారు. స్మార్ట్ మీటర్ల పై సీఎం రేవంత్‌రెడ్డి అసెంబ్లీ వేదికగా అసత్యాలు మాట్లాడారని విమర్శించారు. వ్యవసాయ మోటర్లకు మీటర్ల విషయంలో రైతాంగాన్ని ప్రభుత్వం తప్పుదారి పట్టిస్తుందని ఆదివారం ఒక ప్రకటనలో ఆరోపించారు. కాంగ్రెస్ గెలిస్తే వ్యవసాయ మోటర్లకు మీటర్లు పెడతారని తమ పార్టీ అధినేత కేసీఆర్ పేర్కొన్నట్టే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసే నిర్ణయం తీసుకోనున్నాయని తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి ఆ విషయాన్ని దాచిపెట్టి కేసీఆర్ పాలనలో తీసుకున్న నిర్ణయమని ప్రజలను తప్పుదారి పట్టించాలని చూస్తున్నారని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ హయాంలో కేంద్రం రాష్ట్ర ప్రభుత్వం మెడమీద కత్తిపెట్టినా, ఆర్థికంగా రూ.30వేల కోట్ల నష్టం వాటిల్లినా రైతాంగానికి ఇబ్బందులు కలుగనివ్వలేదని గుర్తుచేశారు. కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి ఏ హామీలు, నిధులు రాకపోయినా తాను మోదీని పెద్దన్నగానే చూస్తున్నానని రేవంత్‌రెడ్డి పేర్కొనటంలో ఆంతర్యం మోటర్లకు మీటర్లు పెట్టడమేనన్నే విషయం అసెంబ్లీ వేదికగా తెలిసిపోయిందని పేర్కొన్నారు. మీటర్లు పెడితే 98 లక్షల రైతు కుటుంబాలకు అన్యాయం జరుగుతుందని, ఎట్టిపరిస్థితుల్లో నూ మీటర్లు పెట్టనీయమని స్పష్టంచేశారు.

# మారిన మాట.. కాసుల వేట

మొదటిపేజీ తరువాయి...

పక్కన పెట్టి.. 'నో' అన్న ఎల్ఆర్ఎస్‌కు 'ఎస్' అంటూ జై కొడుతున్నారు. పేదల ప్రజల నుంచి కోట్ల రూపాయలు వసూలుకు రంగం సిద్ధం చేశారు.

### 25.70 లక్షల దరఖాస్తులు

రాష్ట్రవ్యాప్తంగా లేఅవుట్ క్రమబద్ధీకరణకు మొత్తం 25.70లక్షల దరఖాస్తులు వచ్చాయి. జీహెచ్ఎంసీ పరిధిలో 1.06లక్షలు, హెచ్ఎండీఏ పరిధిలో 3.58 లక్షలు, పట్టణాభివృద్ధి సంస్థల పరిధిలో 1.35 లక్షలు, కార్పొరేషన్లు, మున్సిపాలిటీల్లో 13.68 లక్షలు, పంచాయతీల్లో 6 లక్షల దరఖాస్తులు వచ్చాయి. వీటిలో 4.28 లక్షల దరఖాస్తులు ప్రాసెస్‌లో ఉన్నాయి. నిబంధనలకు విరుద్ధంగా ఉన్న 23వేల దరఖాస్తులను తిరస్కరించారు. డాక్యుమెంట్లు, సరైన సమాచారం ఇవ్వకపోవడంతో దరఖాస్తుల షార్ట్ ఫాల్స్‌లో 2.22లక్షల దరఖాస్తులు ఉన్నాయి. 60వేల దరఖాస్తులను ఆమోదించారు. ఎల్ఆర్ఎస్‌కు దరఖాస్తు చేసిన 25 లక్షల మంది ద్వారా రూ.20వేల కోట్లకు పైగా వసూలు చేసేందుకు తాజాగా ప్రభుత్వం సిద్ధమైంది. 2020లో ఆగస్టు 31 నుంచి అక్టోబర్ 31 వరకు రెండు నెలలపాటు గత ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను స్వీకరించింది. ఓపెన్ ప్లాట్లు, నాన్ లేఅవుట్‌కు సంబంధించిన వాటికి దరఖాస్తుదారులు వెయ్యి రూపాయల ఫీజు చెల్లించి, తమ డాక్యుమెంట్ కాపీని సమర్పించారు. పెద్ద లేఅవుట్ స్థలాలకు సంబంధించి రూ.10 వేలు దరఖాస్తు ఫీజుగా చెల్లించారు. అంతటితోనే ఈ ప్రక్రియ నిలిచిపోయింది. కోర్టు కేసులతో ఈ ప్రక్రియ ఆలస్యమైంది.

### ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల పురోగతి

| సంస్థ | ఎల్ఆర్ఎస్ దరకాస్తులు | ప్రాసెస్‌లో దరకాస్తులు | తిరస్కరించినవి | షార్ట్ ఫాల్ | ఆమోదించిన దరకాస్తులు |
|---|---|---|---|---|---|
| జీహెచ్ఎంసీ | 1,06,921 | 34,644 | 2,903 | 28,135 | 116 |
| హెచ్ఎండీఏ | 3,58,464 | 1,16,148 | 653 | 1,12,906 | 787 |
| పట్టణాభివృద్ధి సంస్థలు | 1,35,937 | 29,652 | 648 | 3903 | 403 |
| పట్టణ స్థానిక సంస్థలు | 13,68,964 | 2,48,388 | 18,737 | 77,039 | 58,907 |
| గ్రామ పంచాయతీలు | 6,00,420 | — | — | — | — |
| మొత్తం | 25,70,706 | 4,28,832 | 22,941 | 2,21,983 | 60,213 |

### కాంగ్రెస్ ప్రభుత్వం కన్ను

తాజాగా ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలనను వేగవంతం చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం ఆదేశించింది. దేవాదాయ, వక్ఫ్, ప్రభుత్వ భూములు, కోర్టు ఆదేశాలు ఉన్న భూములు మినహా ఇతర లేఅవుట్‌లను క్రమబద్ధీకరించాలని ఆదేశాలు జారీ చేసింది. ఎల్ఆర్ఎస్ కోసం ప్రతి జిల్లాకు ఒక ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేయాలని ఉన్నతాధికారులకు సూచించింది. దరఖాస్తుల పరిశీలన త్వరగా పూర్తి చేయడానికి అవసరమైతే ఇతర శాఖల నుంచి డిప్యూటేషన్‌పై సిబ్బందిని తీసుకోవాలని ప్రభుత్వం సూచించింది. ఒకటి రెండు నెలల్లో అన్నింటినీ పరిశీలించి నిధులను ఖజానాకు మళ్లించాలని సర్కారు ప్రయత్నిస్తున్నది. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్ణయం ఇప్పుడు వారికి గుదిబండగా మారనున్నది.

## కాంగ్రెస్ అంటేనే నయవంచన

మొదటిపేజీ తరువాయి...

కాంగ్రెస్, నేడు మాట తప్పిందని ఆదివారం ఆయన ఎక్స్ వేదికగా విమర్శించారు. ప్రతిపక్షంలో ఉండగా ఎల్ఆర్ఎస్‌పై కాంగ్రెస్ నేతల స్పందించిన వీడియోను ఎక్స్‌లో పోస్ట్ చేశారు. హామీల అమలుపై మాట మార్చడం కాంగ్రెస్‌కు అలవాటుగా మారిందని విమర్శించారు. నోఎల్ఆర్ఎస్- నో బీఆర్ఎస్ అంటూ గతంలో ప్రజలను రెచ్చగొట్టి ఇపుడు ఎల్ఆర్ఎస్‌కు ఫీజులు వసూలు చేస్తామనడం కాంగ్రెస్ నేతల మోసపూరిత మాటలకు నిదర్శనమని పేర్కొన్నారు. కాంగ్రెస్ నేతలకు ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా, గతంలో తాము చేసిన ప్రకటనలకు అనుగుణంగా ఎలాంటి ఫీజులు లేకుండా ఎల్ఆర్ఎస్‌ను అమలు చేయాలని, లేదంటే మోసపూరిత హామీ ఇచ్చినందుకు ప్రజలకు క్షమాపణ చెప్పాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

# సీఎంఎస్‌టీఈ లేనట్టేనా?

- నిధుల కోతతో ఔత్సాహిక పారిశ్రామికవేత్తల్లో ఆందోళన
- కేసీఆర్ హయాంలో పారిశ్రామికవేత్తలుగా ఎదిగిన గిరిపుత్రులు

హైదరాబాద్, జూలై 28 (నమస్తే తెలంగాణ): విద్యావంతులైన గిరిజన యువతను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు ఉద్దేశించిన ముఖ్యమంత్రి గిరిజన ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ అండ్ ఇన్నోవేషన్ (సీఎంఎస్‌టీఈఐ) పథకం భవితవ్యంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ పథకానికి గత ఆర్థిక సంవత్సరంలో కేసీఆర్ సర్కార్ రూ.50 కోట్లు కేటాయిస్తే, రేవంత్‌రెడ్డి సర్కార్ ఈ ఆర్థిక సంవత్సరానికి రూ.12.5 కోట్లు మాత్రమే కేటాయించడమే ఇలాంటి అనుమానాలకు కారణం. ఈ కేటాయింపులు కూడా గత లబ్ధిదారులకు చెల్లించాల్సిన సబ్సిడీయేనని సమాచారం. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో ఉదాత్త ఆశయాలతో ప్రారంభించిన ఈ పథకంలో భాగంగా గిరిజన ఉన్నత విద్యావంతులైన యువకులకు ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ (ఐబీఎం) ద్వారా శిక్షణ ఇప్పించి వారిని పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దారు. గిరిజన సంక్షేమశాఖ ద్వారా శిక్షణ ఇప్పించి రూ.కోటి వరకు ఆర్థిక తోడ్పాటుకు సర్కారే పూచీకత్తు ఇచ్చింది. యూనిట్ కాస్ట్‌లో 35% సబ్సిడీని గిరిజన యువతకు అందించింది. ప్రస్తుతం గిరిజన సంక్షేమశాఖకు మంత్రి లేక సీఎంఎస్‌టీఈఐ సహా అనేక పథకాలపై సర్కారుకు వివరాలు చేరడంలేదని గిరిజన యువత భావిస్తున్నది.

**గిరిజన సంక్షేమశాఖ ద్వారా కేసీఆర్ అమలు చేసిన సీఎంఎస్‌టీఈఐ పథకంలో ఇప్పటివరకు లబ్ధి పొందిన గిరిజన తెగల వాటా ఈ విధంగా ఉన్నది.**

| తెగ | లబ్ధిపొందిన శాతం |
|---|---|
| లంబాడి | 72.2 |
| కోయ | 12.2 |
| గోండు | 4.4 |
| నాయక్‌పోడ్ | 3.0 |
| ఎరుకల | 5.0 |
| ఆంధ్ | 0.6 |
| చెంచు | 0.6 |
| పర్దాన్ | 0.8 |
| థోటి | 0.6 |
| కొలాం | 0.6 |

# సీఎం వ్యాఖ్యలతో నేతన్నలకు అవమానం

- వస్త్ర పరిశ్రమ అనుబంధ సంఘాల జేఏసీ ఆగ్రహం

రాజన్న సిరిసిల్ల, జూలై 28 (నమస్తే తెలంగాణ)/గట్టుప్పల్ (చండూరు): బతుకమ్మ చీరలను సూరత్ నుంచి కిలోల చొప్పున తీసుకొచ్చారంటూ సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు నేతన్నలను అవమానపరిచేలా ఉన్నాయని, ఆ వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని వస్త్ర పరిశ్రమ అనుబంధ సంఘాల జేఏసీ డిమాండ్ చేసింది. వస్త్ర పరిశ్రమ సమస్యలను పరిష్కరించి, నేతన్నలకు ఉపాధి కల్పించాలని కోరుతూ సిరిసిల్ల అంబేద్కర్ చౌరస్తాలో వస్త్ర పరిశ్రమ అనుబంధ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో నేతన్నల దీక్ష ఆదివారం ముగిసింది. తెలంగాణ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు మూషం రమేశ్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి హోదాలో ఉండి బతుకమ్మ చీరలు సిరిసిల్లలో కాకుండా సూరత్ నుంచి తెచ్చారని మాట్లాడటం సిగ్గుచేటని మండిపడ్డారు. సీఎం తన మాటలను వెనక్కి తీసుకోవాలని, లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేస్తామని హెచ్చరించారు. సోమవారం నిర్వహించనున్న సిరిసిల్ల కలెక్టరేట్ ముట్టడిని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు.

చండూరులో ప్రింటెండ్ చీరలు దహనం చేస్తున్న నేతన్నలు

### సమస్యలు పరిష్కరించాలని మహార్యాలీ

సమస్యలు పరిష్కరించాలని చేనేత కార్మికులు, మాస్టర్ వీవర్లు నల్లగొండ జిల్లా చండూరు మండల కేంద్రంలో మహా ర్యాలీ నిర్వహించారు. ప్లకార్డులు, ఫ్లెక్సీలు ప్రదర్శిస్తూ రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో చేశారు. దాంతో కొద్దిసేపు ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. ప్రింటెడ్ చీరలను అరికట్టాలని వాటిని దహనం చేశారు. నాయకులు మాట్లాడుతూ.. 11 నెలలుగా త్రిఫ్ట్ ఫండ్ నిధులు రావడం లేదని, 8 నెలలుగా ఆగిన చేనేత మిత్ర నిధులను వెంటన